# కుర్చీ

(నాటకం)



డి. విజయభాస్కర్

# కుర్చీ (నాటకం)

“ దళిత వాడలో ఒక ఇల్లు. గోడకు అంబేద్కర్ ఫోటో ఉంది. అది పంచాయితీ ప్రెసిడెంటు నరసయ్య ఇల్లు దళిత వాడలోని బీదరికం దైన్యం ఆ ఇంటి లోనూ ఉంది”

**నరసయ్య** : ఒసే...... సుంకులూ దువ్వెనందుకో ....మీటింగ్‌కు యాలై పోయింది. (అంబేద్కర్ ఫోటోకు మ్రొక్కుతూ అన్నాడు)

**సుంకులమ్మ**: ఇదిగో....(దువ్వెనిచ్చి తనూ మ్రొక్కుతూ ‘ఓ దేవుడా మా కులమోళ్ళు సదవాలని రాసినావంట. మా భీమయ్య పెద్ద సదువు సదివినాడు. కొలుపు సెయ్యాలని రాసినావంట. మా భీమయ్య ఇంజనీరు అయినాడు. ఊర్లు ఏలాలని రాసినావంట. మా ఇంటాయన ప్రెసిడెంటు అయినాడు. మా అందరిని సల్లగా సూసి నువ్వే కాపాడాల.

**నరసయ్య** : (పైన కండువా వేసుకొని దర్జాగా ఫీలయ్యాడు) మా తమ్ముడు నన్ను ఇట్లగీన సూస్తే .....వాడు ఏమైపోతాడో ఏమో.....

**సుంకులమ్మ**: ఏమైపోతాడు. సూసి సంబరపడిపోతడు. ఇంత పిల్లోడప్పుడు మీయమ్మ సచ్చిపోతే...నేనే అమ్మనై పెంచినా...కాలేజిలో సేరాలంటే కమ్మచ్చిన, మళ్ళీ కావాలంటే ముక్కు రాయిచ్చిన, కొలువుకు ఊరికిపోవాలంటే ఉన్న సెక్కాముక్క కుదవపెట్టి ఇచ్చిన. లే...సుంకులూ నా తమ్ముడి గురించి ఇట్లాగిట్లాగ సెయ్యాలనుకుంటున్నాని నువ్వంటే నాను దేనికైనా వద్దన్నానా?

**నరసయ్య**: నువ్వన్నావని నేనన్నానా?

**సుంకులమ్మ**: సిన్నప్పట్నుంచీ అనుకున్నాం. రూపున రంభ కాకపోయినా గుణం ఉన్న పిల్ల. నా సెల్లెలిని సేసుకుంటానని నీ తమ్ముడు ఆశపెట్టి, ఇప్పుడు పెళ్ళి మాటెత్తితే మొగం ఇరుసుకుంటాడు. ఆ పిల్ల సెప్పలాక పోతుంది. దానికి మాత్రం ఆశలు పేశలు ఉండవా? సిన్నప్పట్నుంచీ ఆశలు పెట్టుకుంది. తప్పిపోతే దానికి మాత్రం సిన్నతనం కాదా? ఒదినా... నీ సెల్లెల్ని సేసుకుంటా .. నీకెందుకు భయం అనడు. నా మీద ఆశలు పెట్టుకోవద్దని అనడు. బెల్లం గొట్టిన రాయిలా గుంటడు.

**నరసయ్య**: అయిందా ? ఇంకా ఉందా ? నీ సోది!

**సుంకులమ్మ**: ఉంటది! ఎందుకుండదు? తమ్ముడ్ని పట్టుకొని దాని మాట ఏమి సేసినవురా .. అని దబాయించి అడక్కుండా! సోది మాట్లాడుతున్నానంటడు. మొగం సూడు.

**నరసయ్య**: ఇదిగో ....వాడు ఇయ్యాల వస్తున్నాడు గదే...వాన్నే అడుగు. సెప్పుతాడు. నీ సెల్లెల్ని సేసుకుంటడో లేదో..

**సుంకులమ్మ:** అడుగుతానా? నిలబెట్టి కడిగేసి, ఉతికేసి, ఎండేసి, ఆరబెట్టనా మల్ల.

**నరసయ్య:** ఆ గూట్లో కాగితాల కట్ట ఉంది. ఇట్ట దీసుకొనిరా! (లోనికెళ్ళింది) (నరసయ్య నవ్వి) ఒట్టి ఎర్రిమాలోకం. దీని సెల్లెల్ని గాక నా తమ్ముడు ఎవరిని సేసుకుంటాడు. వాడు సేసుకుంటే మాత్రం నేనూరుకుంటానా?

**సుంకులమ్మ**: (కాగితాల కట్ట పట్టుకొచ్చింది) అవుని మావా! నువ్వు ఏలిముద్ర లేసిన ఈ కాగితాల కట్ట ఎవరు సూస్తరు?

**నరసయ్య** : పెద్దోలంతా సూస్తారే..

**సుంకులమ్మ** : పెద్దోల్లంటే....!

**నరసయ్య** : ఆకాశమంత ఎత్తున్నోళ్ళు

**సుంకులమ్మ** : ఎహ్ ! సెప్పు మామా...ఇందిరమ్మ సుస్తద్యా?

**నరసయ్య** : ఇందిరమ్మ ఎట్ల సూస్తదే ఎర్రిమొగమా!

**సుంకులమ్మ** : (నాలుకకరుచుకొంది) ఆయమ్మ కోడుకులో?

**నరసయ్య** : ఒక్క కొడుకేమి? మనవడు, మనవరాలు అందరూ సూస్తరు. సర్లే నన్ను పంపిస్తావా? మిటింకి యాలైంది. (నర్సి బావా.....ఓనర్సి బావా! బయటినుండి అరుపులు)

**నరసయ్య** : ఎవరో వస్తున్నారు. లోపలికిపో....

**సుంకులమ్మ** : ఎందుకు? ఎవరో వస్తే నేనెందుకు పోవాలా?

**నరసయ్య** : ఓసి నీయమ్మ! రాజకీయాలు పెంచక, ఇసయాలు మాట్లాడనీక నాకాడకు శానమంది వస్తరు. అళ్ళకి నువు కానరాకూడదు.

**సుంకులమ్మ** : (కిసుక్కున నవ్వింది) కానరాకూడదా? అయితే కండ్లు మూసుకొని రమ్మను.

**నరసయ్య** : (నెత్తిమీద చిన్నగా కొట్టి) అది కాదే ముఖ్యమైనోళ్ళొస్తే, నేనే పిలుస్తాలే....అప్పుడొచ్చి దండం బెట్టాల, అర్థమైందా?

**సుంకులమ్మ** : ఇప్పుడ్నుండీ అన్నీ ఇసిత్రాలే జరుగుతాయనుకుంటూ. (లోనకెళ్ళింది) (ఇంతలో మంగళి జోగులు వచ్చాడు. ఒక చేత్తో కుర్చీ తెచ్చాడు. ఒక మూలన వేశాడు).

**నరసయ్య** : ఏందది?

**జోగులు** : కనపట్టంల్యా! కుర్చీ ...మామూలు కుర్చీ కాదు

**నరసయ్య** : ఆ...దీని గొప్పతనమేంటో..

**జోగులు** : సెప్పుతా ...దొర ఏకబిగిన ఇరవై సంవత్సరాలు దీనిమీద కూసొనే....పంచాయితీ సేసిండు.

**నరసయ్య** : ఓర్నాయనో! ఇక్కడికెందుకు దెచ్చినవురా!

**జోగులు** : నేను తేలే!

**నరసయ్య** : అంటే నేను దెచ్చిన్నా?

**జోగులు** : సెప్పిందిను. దొర మాజీ ప్రెసిడెంటు. నువ్వు తాజా ప్రెసిడెంటువి. అందుకని ఈ కుర్చీ నీకియ్యమని మా దొర అంపిండు.

**నరసయ్య:** ఎందుకురా?

**జోగులు** : దీంట్లో కూసొని నువ్వు తీర్పులు సెప్పాలంట. సెక్రం దిప్పాలంట

**నరసయ్య:** దొర కూసొనే కుర్చీల నాను ఎట్లా కూసోవాల?

**జోగులు** : కూసోకుంటే అడ్డంగా పడుకోరా! లేకపోతే ఏందిరా! దొర సేసిన పని సేసిన వాడివి, దొర కూసున్న కుర్సీల కూసోవా ఏంది?

**నరసయ్య:** (తటపటాస్తుంటాడు.)

**జోగులు** : కూసో...నీకేం భయంలేదు.(భుజాలుపట్టుకొని కూర్చోబెడుతుండగా)

**నరసయ్య:** ఆగాగు.

**జోగులు** : ఏమయింది?

**నరసయ్య** : సుంకులూ....సుంకులూ...! (సుంకులమ్మ లోపల నుండి వచ్చింది)

**సుంకులమ్మ** : దండాలయ్యా!

**జోగులు** : ఇదే మక్కా ! నాకు దండమోడతావ్!

**సుంకులమ్మ** : (నరసయ్యతో చిన్నగా అంది) సేతులు దించమంటవా ఏంది?

**నరసయ్య** : ఒసే నీయమ్మ! ఆడేం కొత్తోడా? దించు. (నెమ్మదిగా చెప్పాడు)

**జోగులు** : దండం మాట దేవుడెరుగ్గాని, సుంకులమ్మక్కో.....కుర్సీ సూసినావా?

**సుంకులమ్మ** : ఓయమ్మో! ఎంత బాగుందో ! ఎక్కడిదన్నా?

**నరసయ్య** : దొర అంపినాడే...నాకని.

**సుంకులమ్మ** : ఎందుకూ..

**నరసయ్య** : ఊ కూసోనీక

**సుంకులమ్మ** : ఎప్పటికీ మనకేనా?

**జోగులు** : ఔ....కాకపోతే వీడు కూసున్న కుర్చీల మళ్ళీ దొర కూసుంటాడా ఏంది?

**సుంకులు** : ఎంత బాగుంది మామ! అందుకే మామా! కాకై కలకాలం బతికే కన్నా. అంసై ఆర్నెల్లు బతకడం మేలని పెద్దలన్నారు. (ప్రెసిడెంటు అయ్యేతలికి ఎంత మర్యాదో! మామ...ఒక్కసారి కూకోవా!కుర్చీలో కూకుంటే ఎట్టుంటవో సుత్తా (ఆశగా అడిగింది)

**జోగులు** : కూసోరా ! మా దొర ఇట్టాగే తొలిసారి కూకున్నప్పుడు పెళ్ళాం సచ్చిపోయింది.

**సుంకులమ్మ** : దొంగ సచ్చినోడా! (వీపుమీద ఒక్కటేసింది)

**జోగులు** : అమ్మో!

**సుంకులమ్మ :** ఈ కుర్సీ వద్దు గిర్సీ వద్దు...తీస్కపోయి మీ దొరకి ఈపో.... (వెంటబడి తరుముకొంది) (జోగులు నవ్వుకుంటూ పరిగెత్తాడు)

**నరసయ్య** : ఆడు ఏలాకోలం సేత్తె ఇదై పోతావేంటే.

**సుంకులమ్మ** : ఇగో... ఆ కుర్చీల కూకుంటే మాత్రం ఒప్పుకోను.

**జోగులు** : అక్కా ! బుద్ధి గెడ్డి తిని అలా అనేసినాను. నర్సిబావ ఆ కుర్సీల కూకోలేదంటే దొర నా గొంతు పిసుకుతాడు..కూకొని

**సుంకులమ్మ** : సర్లే మామా! ఒక్కసారి అగ్గిరాముడిలాగా కూకో...

**జోగులు** : కూకో...కూకో..కూకున్నాకేలే...

**సుంకులమ్మ**: అగో మళ్ళీ

**నరసయ్య** : ఏమయిందిరా !

**జోగులు** : సెప్తాలే

**నరసయ్య** : సెప్పాకే కూకుంటా

**జోగులు** : మా దొర గారింట్లో లగ్నం జరిగింది.

**సుంకులమ్మ** : అబ్బో....ఎంత సల్లని మాట సెప్పినావురా అన్నా! మాఇంట్లో కూడా పెళ్ళి జరగాలని కోరుకో...

**జోగులు:** ఎప్పుడో కోరుకున్నానే...

**సుంకులమ్మ** : ఇంకా సూత్తావేమి కూకో మామా! (కూర్చోబోతుండగా) ఆ మామా! ఇలా కూకోని ఈ సెయ్యి ఇలా గెడ్డం క్రిందెట్టుకొని ఆ సెయ్యి అలా ఎలా ఎనక్కి బెడితే ...అబ్బ...అచ్చం ఎన్టీ రామారావు లాగుంటవు మామా!

**జోగులు** : సుంకులమ్మక్కా....బావ కుర్సీలో కూకున్నాక నువ్వు కూడా ఆ పక్కనే నిలబడ్తావా...?

**సుంకులమ్మ** : నేనెందుకులే అన్నా !

**జోగులు** : ఎన్టీ రామారావు పక్కల శ్రీదేవిలాగుంటవే.....ఒట్టు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Kurchi**

* * *